# నా సెంద్రి

*Kameswari Bhammidipati*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

పచ్చపువ్వంటి యెన్నెల్లో

పల్కిలించి కళ్ళు చిట్లించె చెంద్రిని

సూడాల సూడాల సూసితీరాల

సల్లనీ ఎన్నెట్లో
నల్లనీ నాసెంద్రి నిగనిగా మెరిసే

అందాలు సూసితీరాల
మల్లెపందిరి కాడ నా సెంద్రి

ఎగిరెగిరి పూలు కోసేటియేల

మల్లె వోసనలు అందాలు బలాదూరు

బద్దకంగ వొళ్ళిరిసినసెంద్రి

ఒద్దికైన ఒంపుల్లో
వాగు వంకలన్ని అగుపించేను

ఆమన్మధుని విల్లల్లె తోచేను

మువ్వల సట్టాల తో ముచ్చటగా

నడిచేటి నా సెంద్రి
వొంగి ఏటిలో కడవ ముంచేటియేల

వొగరైన పొగరెంతో తొంగి సూసింది

పొంగి పొరలే పేమంతా
నాగుండెల్లో నింపేసింది

సెరువులో తానమాడేటి
సెంద్రి సెక్కిళ్ళతళతళలు

నా వొల్లంతా రేపాయి తాపాలు

కడుపార బువ్వేట్టి
కిల కిలా నవ్వేటి నా సెంద్రి

కమ్మన్ని పాటల్లో
కోయిలోలె తోచింది
మంచాన పరుండి
మగతనిద్దరలోన
ముసిముసి నవ్వులు సిందించు సెంద్రి

మేఘాల మాటు మెరుపల్లే మెరిసి

ముద్దబంతిపువ్వల్లె తోచింది

సెంద్రి, నేను కూడి
సరసాల తేలేటి యేల
నా సెంద్రి సింగారానికెసిగ్గుపడి

అందాల సెందమామే
మబ్బుల్లో దాగింది
అందాల నా సెంద్రి
అలుకల్లు పోయేటియేల
ఏడురంగులా హరివిల్లె

ఎలతెలా పోయేను
కులుకుల నా సెంద్రి ముందు

తళుకుల్ల తారల్లు తీసికట్టు

సీతాకోక సిలకంటి సెంద్రి

తను వంతా కదిలె పేమకతలె

ముద్ద మందారమంటి
నా సెంద్రి లేని నేను
సెర్లోంచి తీసిన సేపను

బతికున్నా సచ్చినోడనే.

Post your comments on this article